www.siddipetpower.com

# సిద్ధిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 140 | హైదరాబాద్ | శనివారం | 13-09-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## రెండు ప్రధాన రైల్వే లైన్లను రేవంత్‌రెడ్డి విస్మరించారు



**హైదరాబాద్ సెప్టెంబర్ 12(సిద్దిపేట పవర్):**

హైదరాబాద్ నుంచి అమరావతికి గ్రీన్‌ఫీల్డ్ రహదారి ఏపీ విభజన చట్టంలో ఉందని భారత రాష్ట్ర సమితి మాజీ ఎంపీ వినోద్‌కుమార్ అన్నారు. రెండు ప్రధాన రైల్వే లైన్లను సీఎం రేవంత్‌రెడ్డి విస్మరించారని చెప్పారు. ఆదిలాబాద్ పట్టణానికి రైల్లో వెళ్లాలంటే మహారాష్ట్ర మీదుగా వెళ్లాల్సి వస్తోందని, నిజాం కాలంనాటి రైల్వే లైనే ఇప్పటికీ ఉందని చెప్పారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు ఆదిలాబాద్, నిర్మల్, ఆర్మూర్ రైల్వే కోసం సర్వే, డీపీఆర్ సిద్ధం చేయించినట్లు గుర్తు చేశారు. హుజూరాబాద్ మీదుగా కరీంనగర్ నుంచి కాజీపేటకు రైల్వే లైన్‌పై చర్చించలేదని, ఈ రైల్వే లైన్‌లో కొత్త లింకులు కలిపితే.. ఉత్తర తెలంగాణ పది జిల్లాలకు రైల్వే కనెక్టివిటీ వస్తుందని చెప్పారు. ఈ రెండు రైల్వే లైన్లపై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టి పెట్టాలన్నారు. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే జీఎంకు కూడా లేఖ రాసినట్లు తెలిపారు.

## కోల్ ఇండియా ఉద్యోగులకు కేంద్రం శుభవార్త..

బొగ్గు గని రెగ్యులర్ కార్మికులకు కోటి రూపాయల అదనపు బీమా

కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 40 లక్షల వరకు బీమా సౌకర్యం

స్వాతంత్ర్యం తర్వాత తొలిసారిగా ఉద్యోగులందరికీ డ్రెస్ కోడ్

రెగ్యులర్ ఉద్యోగులకు ఎక్స్‌గ్రేషియా రూ. 25 లక్షలకు పెంపు

సెప్టెంబర్ 17 నుంచి కొత్త ప్రయోజనాలు అమల్లోకి రానున్నాయి



**హైదరాబాద్ సెప్టెంబర్ 12(సిద్దిపేట పవర్):**

బొగ్గు గనుల్లో పనిచేసే కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. కోల్ ఇండియాలో పని చేస్తున్న రెగ్యులర్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు భారీ ప్రయోజనాలు కల్పిస్తూ కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి శుక్రవారం కీలక ..మిగతా 2లో



# దక్షిణ భారత కుంభమేళగా పుష్కరాలు

పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలి

ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలి

అధికారులంతా సమన్వయంతో పనిచేయాలి

గోదావరి పుష్కరాలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

## ఫలించిన ఎంపీ రఘునందన్ కృషి

మెదక్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీకి భారీ ఆర్డర్

ప్రధాని, రక్షణ మంత్రులకు రఘునందన్ కృతజ్ఞతలు

ఉద్యోగులు, కార్మికులకు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ

పారిశ్రామికంతో పాటు వ్యవసాయ అభివృద్ధికి కట్టుబాటు



**హైదరాబాద్ సెప్టెంబర్ 12(సిద్దిపేట పవర్):**

మెదక్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీకి భారీగా రూ.1119 కోట్ల రక్షణ ఆర్డర్ లభించింది. ఈ విజయాన్ని మెదక్ ఎంపీ రఘునందన్ రావు తన కృషి ఫలితమని పేర్కొన్నారు. కేంద్ర రక్షణ శాఖ తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ఆయన ప్రధాని నరేంద్ర మోడీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రక్షణ సహాయ మంత్రి సంజయ్ సేథ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పటాన్‌చెరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఉన్న ఈ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ బలోపేతం కోసం ..మిగతా 2లో

## సింగరేణి కాలరీస్ తెలంగాణ ఆత్మ..

ఎందరికో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించింది

సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి పెంచాల్సిన అవసరం ఉంది

కాపర్, గోల్డ్ గనుల వేలంలో సింగరేణి పాల్గొనింది

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :**

సెక్రటేరియట్ లో బొగ్గు బ్లాక్స్ వేలంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణికి కలిగే ప్రయోజనాలు అంశంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బొగ్గు గనులకే పరిమితం కాకుండా ఇతర మినరల్స్ వేలంలో పాల్గొనాలని సింగరేణి బోర్డు నిర్ణయం తీసుకుంది.. సింగరేణి కాలరీస్ తెలంగాణ రాష్ట్రానికి ఆత్మ లాంటిదన్నారు. ఉద్యోగ గని సింగరేణి.. సింగరేణి కాలరీస్ ద్వారా ప్రజలకు ఉద్యోగ అవకాశాలు దొరుకుతున్నాయి.. దీని ద్వారా బ్రతకగలం అనే నమ్మకాన్ని కల్పిస్తుంది.. అదనపు గనులు రాకపోవడం వల్ల నష్టం జరుగుతుంది అన్నారు. ఇంకా గనులు పెంచుకోవాల్సిన అవసరం సింగరేణికి ఉంది అని ఉప ముఖ్యమంత్రి భట్టి పేర్కొన్నారు. ఇక, కాపర్, గోల్డ్ గనుల వేలంలో సింగరేణి పాల్గొనింది అని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. గనులు దక్కించుకుంది, లైసెన్స్ పొందింది.. రాయచూరులో ఉన్న గనుల్లో 37.7 శాతంతో సింగరేణి ఎక్స్ ప్లోర్ లైసెన్స్ పొందింది.. క్రిటికల్ మినరల్స్ లో కూడా సింగరేణి ప్రవేశించాలి.. అందుకోసం ఒక కన్సల్టెన్సీ కమిటీని ఏర్పాటు చేస్తున్నాం.. దేశంలో దొరికే మినరల్స్ పై పరిశీలన ..మిగతా 2లో



## యూరియాపై ఆందోళన వద్దు..

- రైతులకు అవసరమైన ఎరువుల సరఫరా
- ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం
- రెండు రోజుల్లో రాష్ట్రానికి 23 వేల మెట్రిక్ టన్నులు
- ఆర్‌ఎఫ్సీఎల్ పునరుద్ధరించేలా కేంద్రానికి ప్రతిపాదన
- అధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష



## యూరియా కష్టాలు కనిపించడం లేదా?

రైతులు అవస్థలు పడుతుంటే ఏం చేస్తున్నారు?

పైగా మీడియాపై కేసులు పెడతారా?

రైతుల కష్టాలను చూపిస్తే అణచివేతలా?

ఆంక్షలతో జర్నలిస్టులను భయపెట్టలేరు

ప్రభుత్వంపై హరీశ్ రావు ఫైర్



## వదిలే ప్రసక్తే లేదు.. సీబీఐకి ఫిర్యాదు చేస్తాం

అవినీతిని కట్టడి చేయకుంటే సింగరేణి భవన్ ను ముట్టడిస్తాం

రాబోయే సింగరేణి ఎన్నికల్లో హెచ్‌ఎంఎస్ దే విజయం

కార్మిక చట్టాలన్నీ అమలయ్యే వరకు పోరాటం

హెచ్‌ఎంఎస్, జాగృతి రెండు కళ్లలా పనిచేస్తాయి

టీజీబీకేఎస్ కు గెలిచే సీను లేదు

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత



**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :**

'సింగరేణిలో కాంగ్రెస్ అవినీతికి పాల్పడుతున్నారు.. ప్రతి కాంట్రాక్ట్ లో 25 శాతం అవినీతి జరుగుతోంది.. 10 శాతం వాటా కాంగ్రెస్ పెద్దలకు వెళ్తోంది.. ఈ అవినీతిని ఎట్టిపరిస్థితుల్లో అంగీకరించం.. అవినీతిపై చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం, సీఎంలను డిమాండ్ చేస్తున్నాం.. ప్రభుత్వం స్పందించకుంటే మేమే సీబీఐకి, కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేస్తాం' అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. హైదరాబాద్ లోని బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో శుక్రవారం హెచ్ఎంఎస్ - సింగరేణి జాగృతి సంయుక్త సమావేశం(ఏబీ సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కార్యవర్గ సమావేశం) నిర్వహించారు. హెచ్ఎంఎస్ గౌరవాధ్యక్షురాలిగా ఎన్నికైన కవిత ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణిలో అవినీతి రాజ్యమేలుతోందని ఆరోపించారు. సింగరేణిలో జరుగుతోన్న అవినీతికి వ్యతిరేకంగా హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో సింగరేణి భవన్ ను ముట్టడిస్తామని స్పష్టం చేశారు. త్వరలోనే జరగబోయే సింగరేణి గుర్తింపు ..మిగతా 2లో

## స్పీకర్ నిర్ణయంపై ఉత్కంఠ!



ఫిరాయింపు ఎమ్మెల్యేల సమాధానంపై ఏం చేయబోతున్నారు?

సంతృప్తి చెందుతారా?

వ్యక్తిగతంగా హాజరుకావాలని కోరతారా?

స్పీకర్ కోర్టుకు ప్రిపేర్ అవుతున్న బీఆర్ఎస్

మరిన్ని వివరాలను సేకరిస్తున్న గులాబీపార్టీ

ఈ నెల 14 వరకు స్పీకర్ గడువు

ఇవ్వడంతో లీగల్ టీంతో స్టడీ

అవసరం అయితే మళ్లీ సుప్రీంకోర్టు వెళ్లేందుకు సన్నద్ధం

పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటుపడేవరకు పోరాటం

విమర్శలకు పదును పెట్టిన బీఆర్ఎస్ నేతలు

# నడుస్తున్నది సర్కారా? సర్కసా?

## యాకుత్‌పురా మ్యాన్‌హోల్ ఘటనపై కేటీఆర్ ఆగ్రహం

ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం వల్లే ప్రమాదాలు అని ఆరోపణ

జీహెచ్‌ఎంసీ, హైడ్రా, జలమండలి ఒకరిపై ఒకరు నెపం నెట్టుకుంటున్నాయని వెల్లడి



## కోల్ ఇండియా ఉద్యోగులకు కేంద్రం శుభవార్త..

**మొదటిపేజీ తరువాయి**

ప్రకటన చేశారు. ఇందులో భాగంగా రెగ్యులర్ ఉద్యోగులకు కోటి రూపాయల అదనపు బీమా కవరేజీతో పాటు, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటిసారిగా కార్మికులు, అధికారులందరికీ ఒకేరకమైన డ్రెస్ కోడ్ ప్రవేశపెట్టనున్నట్లు ఆయన తెలిపారు.



రాంచీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు, విశ్వకర్మ పూజను పురస్కరించుకుని ఈ సెప్టెంబర్ 17వ తేదీ నుంచి ఈ కొత్త పథకాలు అమల్లోకి వస్తాయని ఆయన స్పష్టం చేశారు. కొత్త నిబంధనల ప్రకారం, కోల్ ఇండియాలోని రెగ్యులర్ ఉద్యోగులకు కోటి రూపాయల అదనపు బీమా లభిస్తుందని, కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 40 లక్షల వరకు బీమా వర్తిస్తుందని వివరించారు. దీంతో పాటు, రెగ్యులర్ ఉద్యోగులకు ఇచ్చే ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని రూ. 15 లక్షల నుంచి రూ. 25 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు.

ఉద్యోగులకు గౌరవప్రదమైన గుర్తింపు ఇవ్వాలనే లక్ష్యంతో దేశంలోని అన్ని బొగ్గు గనుల్లో ఒకేరకమైన డ్రెస్ కోడ్ తీసుకువస్తున్నామని కిషన్ రెడ్డి అన్నారు. ఈ యూనిఫామ్‌లను కోల్ ఇండియా సంస్థే అందిస్తుందని, ఇది అధికారులకు కూడా వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు.

మోదీ ప్రభుత్వ హయాంలో బొగ్గు రంగం గణనీయమైన అభివృద్ధి సాధించిందని మంత్రి తెలిపారు. దేశంలో బొగ్గు ఉత్పత్తి మొదటిసారిగా ఒక బిలియన్ టన్నులు దాటిందని, దిగుమతులు తగ్గించుకోవడం ద్వారా గత ఆర్థిక సంవత్సరంలో రూ. 60,000 కోట్ల విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేశామని చెప్పారు. ప్రభుత్వం కేవలం బొగ్గుపైనే కాకుండా, కీలక ఖనిజాల అన్వేషణపై కూడా దృష్టి సారించిందని, ఇందుకోసం రూ. 32,000 కోట్లతో 'నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్' ప్రారంభించినట్లు ఆయన గుర్తుచేశారు. దేశంలో 74 శాతం విద్యుత్ థర్మల్ పవర్ నుంచే ఉత్పత్తి అవుతున్నందున, ఇంధన భద్రతకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## ఫలించిన ఎంపీ రఘునందన్ కృషి

**మొదటిపేజీ తరువాయి**

తాను ఎంపీగా గెలిచినప్పటి నుంచి నిరంతరం కృషి చేస్తున్నానని రఘునందన్ రావు గుర్తు చేశారు. అధికారులు, ఉద్యోగులు, కార్మికులతో అనేకసార్లు సమావేశాలు నిర్వహించి, సమస్యలపై కేంద్రానికి విజ్ఞప్తులు సమర్పించిన విషయాన్ని ఆయన వివరించారు. అలాగే, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సహాయ మంత్రి సంజయ్ సేథ్‌లను అనేకసార్లు కలసి ప్రతిపాదనలు సమర్పించానని తెలిపారు. దీనికి స్పందించిన కేంద్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ ఫ్యాక్టరీకి పెద్ద ఎత్తున ఆర్డర్ మంజూరు చేయడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఈ ఆర్డర్ వల్ల ఫ్యాక్టరీ ఉద్యోగులు, కార్మికులు మరింత ఉత్సాహంతో ముందుకు సాగుతారని రఘునందన్ రావు అన్నారు. మెదక్ ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన



తాను అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తానని, పారిశ్రామిక అభివృద్ధితో పాటు వ్యవసాయ రంగానికీ సమాన ప్రాధాన్యత ఇస్తానని ఆయన స్పష్టం చేశారు.

## వదిలే ప్రసక్తే లేదు.. సీబీఐకి ఫిర్యాదు చేస్తాం

**మొదటిపేజీ తరువాయి**

సంఘం ఎన్నికల్లో కార్మికుల విశ్వాసం పొంది హెచ్ఎంఎస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్మికుల హక్కుల కోసం పనిచేస్తానని హామీ ఇచ్చారు. టీబీజీకేఎస్ అనేది మొన్న ఎన్నికల్లో పోటీనే చేయలేదని, గుర్తింపు సంఘం అనుకుంటున్న వాళ్లు వాపును చూసి బలుపు అనుకుంటున్నారని, నిజానికి సింగరేణి ఎన్నికల్లో వాళ్లకు గెలిచే అంతా సీన్ లేదన్నారు. అప్పుడు ఉన్న పొలిటికల్ సిచ్యువేషన్ కారణంగా ఆ పరిస్థితి వచ్చిందని వెల్లడించారు. సింగరేణిలో ఇప్పుడున్న ఎర్రజెండా కాకుండా మరొక జెండా ముందుకు రాబోతోందని, హెచ్ఎంఎస్, జాగృతి సంస్థలు మొత్తం 40 వేల మంది సింగరేణి కార్మికుల కోసం పనిచేస్తాయన్నారు. కార్మిక చట్టాలన్నీ అమలయ్యేలా మనం పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు.

గతంలో కేసీఆర్ చెప్పారనే టీబీజీకేఎస్ కు ఓటు వేశారని, సంఘం గౌరవాధ్యక్షురాలిగా నేను కార్మికుల సమస్యలపై స్టడీ చేసి కేసీఆర్ తో మాట్లాడి వాటిని పరిష్కరించానన్నారు. కేసీఆర్ ఇప్పుడు అధికారంలో లేరు.. సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఇప్పుడున్న టీబీజీకేఎస్ నాయకులు ఎందుకు పోరాటం చేయటం లేదో కార్మికులకు, తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతిక్షణం కార్మికుల కోసం ఫీల్డ్ లో ఉండి పనిచేసే వారే కార్మిక సంఘం గెలుస్తారన్నారు. టీబీజీకేఎస్ నాయకులు అవినీతి చేయొద్దని గతంలో నేను ఎన్నోసార్లు చెప్పాను.. అయినా నాయకులు స్వార్థంతో అవినీతి చేశారన్నారు. కార్మిక సంఘాల్లో యువతను ప్రోత్సహించాలని కోరినా పట్టించుకోలేదని మండిపడ్డారు. కేసీఆర్ సింగరేణి సంస్థను కన్నబిడ్డలా చూసుకున్నారు.. వారి మార్గంలోనే హెచ్ఎంఎస్ కూడా పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వారి తీరుకు వ్యతిరేకంగా కొట్లాడుదాం అన్నారు. సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలను తగ్గించేందుకు కొత్త కొర్రీలు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న మైన్స్, మినరల్స్ ను వినియోగించుకొని ప్రభుత్వం కొత్త ఉద్యోగాలు సృష్టించాలన్నారు. సింగరేణి ప్రాంత ప్రజలకు దక్కాల్సిన నిధులను దారి మళ్లిస్తున్నారన్నారు. లాభాల్లో ఉన్న సింగరేణి సంస్థకు కాంగ్రెస్ ప్రభుత్వం 42 వేల కోట్ల బకాయిలు పెట్టి నష్టాల్లోకి నెట్టేస్తోందని, ఇలా చేస్తే సంస్థ భవిష్యత్ ఏం కావాలి? అని ప్రశ్నించారు. సింగరేణి ఎన్నికల్లో గెలవబోయేది మనమేనని, మహిళ కార్మికుల సంక్షేమం, వారి వసతుల కోసం కూడా పోరాటం చేద్దామన్నారు. హెచ్ఎంఎస్ లో సభ్యత్వాలు పెంచాలని, ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ కూడా నిర్వహిద్దామన్నారు. హెచ్ఎంఎస్, జాగృతి రెండు కళ్లలా పనిచేస్తాయని తెలిపారు. హెచ్ఎంఎస్, జాగృతి కొత్త కాంబినేషన్.. అదే విన్నింగ్ కాంబినేషన్ కాబోతుందని ధీమా వ్యక్తం చేశారు.

## నడుస్తున్నది సర్కారా? సర్కసా?

- **యాకుత్‌పురా మ్యాన్‌హోల్ ఘటనపై కేటీఆర్ ఆగ్రహం**
- **ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం వల్లే ప్రమాదాలు అని ఆరోపణ**
- **జీహెచ్ఎంసీ, హైడ్రా, జలమండలి ఒకరిపై ఒకరు నెపం నెట్టుకుంటున్నాయని వెల్లడి**

**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :**



కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. హైదరాబాద్‌లోని యాకుత్‌పురాలో తెరిచి ఉంచిన మ్యాన్‌హోల్‌లో చిన్నారి పడిపోయిన ఘటనను ప్రస్తావిస్తూ, ఇది ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రభుత్వాన్ని నడుపుతున్నారా? లేక సర్కస్ నడుపుతున్నారా? అని ఆయన ఘాటుగా ప్రశ్నించారు.

యాకుత్‌పురాలో జరిగిన ఘటనలో అదృష్టవశాత్తూ పాప ప్రాణాలతో బయటపడిందని, లేదంటే ఆ కుటుంబానికి తీరని శోకం మిగిలేదని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన తర్వాత తప్పును సరిదిద్దుకోవాల్సిన ప్రభుత్వ శాఖలు, ఒకరిపై ఒకరు నిందలు వేసుకోవడం దారుణమని అన్నారు. జీహెచ్ఎంసీ వారు ఇది హైడ్రా తప్పంటే, వారు అది జలమండలి పొరపాటని చేతులు దులుపుకున్నారని తెలిపారు. అసలు తమకు సంబంధమే లేదని జలమండలి ప్రకటించిందని ఆయన పేర్కొన్నారు.

మున్సిపల్ శాఖలోని మూడు కీలక విభాగాల మధ్య సమన్వయం పూర్తిగా కొరవడిందని కేటీఆర్ ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి కేవలం కాసుల వేటపైనే దృష్టి పెట్టారని, పరిపాలనను గాలికొదిలేశారని విమర్శించారు. శాఖల మధ్య సమన్వయ లోపం వల్ల నగర ప్రజలు ప్రత్యక్ష నరకాన్ని చూస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# స్పీకర్ నిర్ణయంపై ఉత్కంఠ!

- **ఫిరాయింపు ఎమ్మెల్యేల సమాధానంపై ఏం చేయబోతున్నారు?**
- **సంతృప్తి చెందుతారా? వ్యక్తిగతంగా హాజరుకావాలని కోరతారా?**
- **స్పీకర్ కోర్టుకు ప్రిపేర్ అవుతున్న బీఆర్ఎస్**
- **మరిన్ని వివరాలను సేకరిస్తున్న గులాబీపార్టీ**
- **ఈ నెల 14 వరకు స్పీకర్ గడువు ఇవ్వడంతో లీగల్ టీంతో స్టడీ**
- **అవసరం అయితే మళ్లీ సుప్రీంకోర్టు వెళ్లేందుకు సన్నద్ధం**
- **పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటుపడేవరకు పోరాటం**
- **విమర్శలకు పదును పెట్టిన బీఆర్ఎస్ నేతలు**

**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :**



ఫిరాయింపుల ఎమ్మెల్యేలపై స్పీకర్ ఏం నిర్ణయం తీసుకుంటారనేది ఇప్పుడు రాజకీయ వర్గాలతో పాటు ప్రజల్లోనూ ఉత్కంఠ నెలకొంది. తాము పార్టీ మారలేదని, బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నామని బీఆర్ఎస్ పార్టీ బీఫాంపై గెలిచి కాంగ్రెస్ కు వెళ్లిన ఎమ్మెల్యేలు స్పీకర్ కు వివరణ ఇచ్చారు. ఆ వివరణ పత్రాలను బీఆర్ఎస్ పార్టీ నుంచి కోర్టుకు వెళ్లిన ఎమ్మెల్యేలు కేపీ వివేకానందగౌడ్, కౌశిక్ రెడ్డికి స్పీకర్ పంపారు. ఈ నెల 14లోగా రిప్లై ఇవ్వాలని స్పీకర్ సూచించారు. అయితే ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఇచ్చిన వివరణ కాపీలపై బీఆర్ఎస్ న్యాయవాదులతో కసరత్తు చేస్తున్నారు. ఎలా ముందుకెళ్లాలనేదానిపై న్యాయ నిపుణుల సలహాలు సైతం తీసుకుంటున్నారు.

ప్రస్తుతం స్పీకర్ బెంగుళూరులో జరుగుతున్న 11వ కామన్వెల్త్ పార్లమెంట్ అసిసియేషన్ ఇండియా రీజియన్ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ నెల 14వరకు కాన్ఫరెన్స్ కొనసాగనున్నది. అయితే స్పీకర్ వచ్చిన తర్వాత ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నారనేది ఇప్పుడు హాట్ టాపిక్ అయింది. ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఇచ్చిన వివరణకు స్పీకర్ సంతృప్తి చెందుతారా? లేదా? అనేది కూడా చర్చమొదలైంది. వ్యక్తిగతంగా ఫిరాయింపులు ఎమ్మెల్యేలు హాజరు అయి వివరణ ఇవ్వాలని కోరతారా? అనేది కూడా చర్చకు దారితీసింది. మరోవైపు బీఆర్ఎస్ నుంచి కూడా స్పీకర్ కోర్టులో విచారించనున్నారు. అందుకు న్యాయవాదులు వాదనాలు వినిపించేందుకు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. బీఆర్ఎస్ మరోసారి ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలు పార్లమెంట్ ఎన్నికల్లో చేసిన ప్రచారం, అందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలతో పాటు కాంగ్రెస్ సమావేశాల్లో పాల్గొన్న ఫొటోలు, కండువాలు కప్పిన ఫొటోలను, తాజాగా చేసిన కొన్ని వ్యాఖ్యలకు వీడియోలను సేకరిస్తున్నారు. స్పీకర్ ముందు మరోసారి ఉంచాలని బీఆర్ఎస్ భావిస్తుంది. ఒకవేళ స్పీకర్ దగ్గర సంతృప్తి చెందకపోతే మరోసారి సుప్రీంకోర్టుకు వెళ్లేందుకు కూడా సిద్ధమవుతున్నట్లు పార్టీ నేతలు తెలిపారు. స్పీకర్ విచారణ షెడ్యూల్ ఇంకా రాలేదని, వచ్చిన వెంటనే వాదనలు వినిపిస్తామన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటుపడేవరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

**విమర్శలకు పదునుపెట్టిన బీఆర్ఎస్**

బీఆర్ఎస్ పార్టీ విమర్శలకు పదును పెట్టింది. ఫిరాయింపులు ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని స్పీకర్ కు సమాధానంలో చెప్పడం సిగ్గుచేటని విమర్శలు గుప్పించారు. రేవంత్ ను కలిసింది కేవలం నియోజకవర్గ అభివృద్ధి కోసం అంటే ప్రజలు నమ్ముతారా..? రేవంత్ కప్పింది పార్టీ జెండా కాదు.. జాతీయ జెండా అని చెప్పడం హాస్యాస్పదం అని మండిపడుతున్నారు. జాతీయ జెండాను అవహేళన చేయడం సరికాదని, దొంగతనం చేసి తప్పించుకోలేని స్థితిలో ఎమ్మెల్యేలు ఉన్నారని, ఇప్పటికే పార్టీ విశ్వాసం కోల్పోయారన్నారు. నమ్మిన పార్టీకి, ప్రజలకు ద్రోహం చేసిన ఎమ్మెల్యేలను ప్రజలు క్షమించరు..కోట్లాది మంది ప్రజలకు గంతలు కట్టే ప్రయత్నం చేస్తున్నారని తీవ్ర విమర్శలు చేస్తున్నారు. వాళ్ళను డిస్కాలిఫై చేయడం ఖాయం ఖాయమని, పార్టీ మారిన 10 సెగ్మెంట్లలో ఉప ఎన్నికలు రావడం.. ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

**అసెంబ్లీ రికార్డులో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే**

బీఆర్ఎస్ పార్టీ బీఫాంపై గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరారు. దాదాపు ఏడాదిన్నర అవుతున్నా అసెంబ్లీ రికార్డుల్లో మాత్రం ఇంకా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గానే ఉన్నారు. అసెంబ్లీ బయట కాంగ్రెస్ ఎమ్మెల్యేలుగా చెలామణి అవుతూ.. అసెంబ్లీ రికార్డుల్లో మాత్రం బీఆర్ఎస్ ఎమ్మెల్యేగానే ఉన్నారు. బీఆర్ఎస్ నేతలు సైతం పలు సందర్భాల్లో 38మంది ఎమ్మెల్యేలు ఉన్నా సంఖ్యకు అనుగుణంగా మాట్లాడేందుకు సమయం ఇవ్వాలని అసెంబ్లీలో కోరుతున్న సందర్భాలు ఉన్నాయి. తాజాగా అసెంబ్లీ సమావేశాల్లోనూ తమ సంఖ్య 38 మంది అని అందుకు తగిన విధంగా మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరడం ఇప్పుడు హాట్ టాపిక్ అయింది. అంతేకాదు గన్ పార్కు వద్ద నిరసన చేపట్టిన సందర్భంలోనూ ఇదే వ్యాఖ్యలు చేశారు. వీటన్నింటిని స్పీకర్ పరిగణలోకి తీసుకుంటారా? కేవలం ఫిరాయింపు ఎమ్మెల్యేల వివరణపైనే విచారణ చేస్తారా అనేది చూడాలి.



## యూరియాపై ఆందోళన వద్దు..

- **రైతులకు అవసరమైన ఎరువుల సరఫరా**
- **ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం**
- **రెండు రోజుల్లో రాష్ట్రానికి 23 వేల మెట్రిక్ టన్నులు**
- **ఆర్ఎఫ్సీఎల్ పునరుద్ధరించేలా కేంద్రానికి ప్రతిపాదన**
- **అధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష**

**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :**

రాష్ట్రంలోని రైతులకు అవసరమైన ఎరువుల సరఫరా నిరంతరంగా కొనసాగించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సచివాలయంలో శుక్రవారం యూరియా సరఫరాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని ఆర్ఎఫ్సీఎల్ ఎరువుల కర్మాగారాన్ని తిరిగి పునరుద్ధరించేలా మరోసారి కేంద్రాన్ని కోరాలని ఆదేశించారు. రాష్ట్రానికి శుక్రవారం 11,930 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అయిందన్నారు. గత రెండు రోజులలో 23 వేల మెట్రిక్ టన్నులు యూరియా వచ్చిందని, మరో 4 రోజుల్లో 27,650 మెట్రిక్ టన్నుల యూరియా రానున్నదని వెల్లడించారు. రైతులకు ఎరువుల పంపిణీ అంతరాయం లేకుండా ఉండేందుకు రైతు వేదికలలో కూడా సేల్స్ పాయింట్లు ఏర్పాటు చేయాలని మరోసారి జిల్లా అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ సెక్రెటరీ రఘునందన్ రావు, డైరెక్టర్ గోపీ ఈ సమీక్షలో పాల్గొన్నారు.

**ఇక్రిశాట్‌తో కలిసి పని చేస్తాం..**

వ్యవసాయ అభివృద్ధికి ఇక్రిశాట్‌తో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సచివాలయంలో ఇక్రిశాట్ ప్రతినిధులతో భేటీ అయ్యారు. చిక్కుళ్ళు, తృణధాన్యాల మెరుగైన రకాలతో పాటు, వివిధ పంటలలో తాము అమలు చేస్తున్న వ్యవసాయ సాంకేతిక పద్ధతులను వారు వివరించారు. ఇక్రిశాట్ సహకారాన్ని బలోపేతం చేయడం ద్వారా రాష్ట్రంలో వ్యవసాయ రంగం మరింతగా ఎలా అభివృద్ధి చెందుతుందనే దానిపై చర్చించారు. తెలంగాణలో వ్యవసాయ రంగం అభివృద్ధి చెందడానికి అవసరమైన సాంకేతిక సహకారాన్ని అందిస్తామని ఇక్రిశాట్ ప్రతినిధులు తెలిపారు. డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ స్టాన్‌ఫోర్డ్ బ్లేడ్, జనరల్ రీసెర్చ్ డాక్టర్ హరి కిషన్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## యూరియా కష్టాలు కనిపించడం లేదా?

- **రైతులు అవస్థలు పడుతుంటే ఏం చేస్తున్నారు?**
- **పైగా మీడియాపై కేసులు పెడతారా?**
- **రైతుల కష్టాలను చూపిస్తే అణచివేతలా?**
- **ఆంక్షలతో జర్నలిస్టులను భయపెట్టలేరు**
- **ప్రభుత్వంపై హరీశ్ రావు ఫైర్**

**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :**

రైతుల యూరియా కష్టాలను ప్రసారం చేస్తున్న మీడియాపై కేసులు పెడతారా అంటూ మాజీ మంత్రి హరీశ్ రావు ఫైరయ్యారు. అణచివేతలు, ఆంక్షలతో జర్నలిస్టులను భయపెట్టలేరని మండిపడ్డారు. రైతులు పడుతున్న యూరియా కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకు ప్రయత్నించిన ఓ జర్నలిస్టుపై పోలీసులు అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గమని అన్నారు. ఎక్స్ వేదికగా హరీశ్ రావు శుక్రవారం ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. రైతుల సమస్యలను తెలుసుకునేందుకు వెళ్లిన జర్నలిస్టుపై పోలీసులు ఉల్టా కేసులు పెట్టడం రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనం అన్నారు. గడిచిన 2 నెలలుగా రైతులు యూరియా కోసం అష్టకష్టాలు పడుతుంటే పట్టించుకోని ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతున్న మీడియాపై కేసులు పెట్టడం శోచనీయం అంటూ మండిపడ్డారు. శాంతిభద్రతల నిర్వహణను పక్కన పెట్టి ప్రజల గొంతు నొక్కేందుకు పోలీసులను వాడడం అప్రజాస్వామికం అన్నారు. జర్నలిస్ట్‌పై పెట్టిన కేసులను తక్షణం ఉపసంహరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, డీజీపీని డిమాండ్ చేశారు.



**ఇది అత్యంత దుర్మార్గం**

మధ్యాహ్న భోజన పథకం కార్మికులపై ప్రభుత్వం కర్కశంగా, కఠినంగా వ్యవహరించడం అత్యంత దుర్మార్గమని హరీశ్ రావు మండిపడ్డారు. శుక్రవారం మధ్యాహ్న భోజన కార్మికులు ఆయన్ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పెండింగ్ బిల్లులు, వేతనాల కోసం కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు, నిరసనలు చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తుండడం దారుణమన్నారు. ఎన్నికల సమయంలో వేతనాలు పెంచుతామని నమ్మించి, ఇప్పుడు నయవంచన చేయడం ద్రోహం చేయడమే అవుతుందని విమర్శించారు. ఉన్నఫలంగా మధ్యాహ్న భోజన పథకం నుంచి దూరం చేస్తే 20 ఏండ్లుగా పని చేస్తున్న కార్మికుల పరిస్థితి ఏం కావాలి అని ప్రశ్నించారు. ఏడాది కాలంగా బిల్లులు చెల్లించకపోవడంతో అప్పులు చేసి మరీ విద్యార్థులకు భోజనాలు పెట్టిన ఆ చిరు ఉద్యోగుల ఆర్థిక భారం ఎవరు తీర్చాలి అని అడిగారు. ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం వల్ల మధ్యాహ్న భోజన కార్మికుల బతుకులు రోడ్డున పడే ప్రమాదం ఉందన్న విషయాన్ని గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

## దక్షిణ భారత కుంభమేళగా పుష్కరాలు

- **పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలి**
- **ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలి**
- **అధికారులంతా సమన్వయంతో పనిచేయాలి**
- **గోదావరి పుష్కరాలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష**

**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :**



గోదావరి పుష్కరాల ఏర్పాట్లు, ముందస్తు సన్నద్ధతపై శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎంతో పాటు మంత్రి కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ధార్మిక సలహాదారు గోవింద హరి తదితరులు పాల్గొన్నారు. ఇక, గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలన్నారు. అందుకు అవసరమైన ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అలాగే, రాష్ట్రంలో గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. దీంతో పాటు పుష్కరాల ఏర్పాట్లు, రాబోయే భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలన్నారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా తగిన సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు సీఎం రేవంత్ రెడ్డి. అయితే, 2027లో జులై 23వ తేదీ నుంచి గోదావరి పుష్కరాలు ప్రారంభమవుతాయి. ఇప్పటి నుంచి దాదాపు 22 నెలల వ్యవధి ఉన్నందున శాశ్వతమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మహారాష్ట్ర నుంచి తెలంగాణలో ప్రవేశించే గోదావరి నదికి రాష్ట్రంలో 560 కిలోమీటర్ల తీర ప్రాంతముంది. దాదాపు 74 చోట్ల పుష్కర ఘాట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరముంటుందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. కాగా, బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరం వెంట ఉన్న ధర్మపురి, కాళేశ్వరంతో పాటు అన్ని ప్రధాన ఆలయాలను మొదటగా అభివృద్ధి చేయాలన్నారు ముఖ్యమంత్రి రేవంత్. ఇక, ప్రధాన ఆలయాల దగ్గర భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది, ఆలయ పరిసరాల్లోని పుష్కర ఘాట్ల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యంగా ఎంచుకోవాలన్నారు. ఆలయ అభివృద్ధితో పాటు అక్కడ శాశ్వత పుష్కర ఘాట్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అలాగే, రెండో ప్రాధాన్యంగా పుష్కర స్నానాలకు వీలుగా ఉండే గోదావరి తీర ప్రాంతాలను అభివృద్ధి చేయాలి.. ఒకే రోజు రెండు లక్షల మంది భక్తులు పుష్కర ఘాట్లకు తరలి వచ్చినా ఇబ్బంది లేకుండా రోడ్లు, రహదారుల నిర్మాణంతో పాటు వాహనాల పార్కింగ్, తాగు నీరుతో పాటు భక్తులకు అవసరమైన వసతులన్నీ ఉండేలా ప్లాన్ చేసుకోవాలన్నారు. అలాగే, మహా కుంభమేళాతో పాటు గతంలో వివిధ రాష్ట్రాల్లో పుష్కరాలు, ఆలయాల అభివృద్ధి, భక్తులకు అవసరమైన సౌకర్యాల రూపకల్పనలో అనుభవమున్న కన్సల్టెన్సీలను నియమించుకోవాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతో పాటు గోదావరి తీరం వెంట ఉన్న అన్ని ఆలయాలన్నింటినీ సందర్శించి విడివిడిగా ప్రాజెక్టు రిపోర్టులు సిద్ధం చేయాలన్నారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఆలయాల అభివృద్ధికి డిజైన్లు రూపొందించాలన్నారు. ఇక, పుష్కరాల ఏర్పాట్లకు కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. కాగా, స్వచ్ఛ భారత్, జల్ జీవన్ మిషన్ తో పాటు అందుబాటులో ఉన్న కేంద్ర పథకాలన్నింటితో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. వాటికి అవసరమైన అనుమతులు తీసుకోవాలన్నారు. దక్షిణ భారత కుంభమేళాకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని కేంద్రం నుంచి స్పెషల్ ప్యాకేజీ కోరేందుకు వీలుగా ఈ పనుల జాబితాను సిద్ధం చేయాలని చెప్పారు. పుష్కరాల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లలో పర్యాటక శాఖ, నీటి పారుదల శాఖ, దేవాదాయ శాఖ సమన్వయంతో పని చేయాలని రేవంత్ రెడ్డి అన్నారు.

## సింగరేణి కాలరీస్ తెలంగాణ ఆత్మ..

**మొదటిపేజీ తరువాయి**

చేసి నివేదిక అందిస్తుంది.. గ్రీన్ ఎనర్జీపై కూడా సింగరేణి దృష్టి పెట్టింది.. ఫ్లోటింగ్ సోలార్ ఇప్పటికే పెట్టింది.. గ్రీన్ హైడ్రోజన్ పై కూడా దృష్టి సారిస్తుంది.. త్వరలోనే సింగరేణి సంస్థ గ్లోబల్ కాబోతోంది.. వేలంలో పాల్గొనకపోవడం వల్ల సంస్థకు నష్టం జరుగుతుందని కార్మిక సంఘాలు వినతిపత్రం సమర్పించాయి.. బొగ్గు బ్లాక్స్ వేలంతో.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణికి కలిగే ప్రయోజనాలు అనే అంశంపై సీఎండీ బలరాం ప్రజెంటేషన్ ఇస్తున్నారని ఉప ముఖ్యమంత్రి విక్రమార్క వెల్లడించారు.



## చేగుంట ప్రభుత్వ కళాశాల ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**దుబ్బాక సిద్దిపేట పవర్ సెప్టెంబర్ 12 ప్రతినిధి**

చెగుంట పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఈరోజు ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని, ప్రతిభావంతులైన విద్యార్థులను అభినందించి, వారికి పురస్కారాలు ఇవ్వడం జరిగింది. విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని ,కష్టపడి ఇష్టపడి చదివి మంచి ఉన్నతమైన స్థానాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. అధ్యాపకులు విద్యార్థులను మంచి క్రమశిక్షణతో మెలగే విధంగా తీర్చిదిద్దాలని సూచించారు. విద్యార్థులపై తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదవాలని, స్వర్గీయ మాజీ మంత్రి చెరుకు ముత్యం రెడ్డి కట్టించిన కళాశాల పేరును నిలబెట్టే విధంగా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, చేగుంట మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,చేగుంట మాజీ ఏఎంసీ చైర్మన్ రజనక ప్రవీణ్ కుమార్,Pacs చైర్మన్ ఐతె రఘురాం,ఐతె పరంజ్యోతి, కళాశాల ప్రిన్సిపల్ కృష్ణ రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ కర్రి అనిత, కళాశాల సిబ్బంది, చేగుంట సబ్ ఇన్స్పెక్టర్ చైతన్య రెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# మైనార్టీలకు కాంగ్రెస్ అండ

- రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి
- వైఎంసీఏ లో చిన్నప్పుడు క్రికెట్, టేబుల్ టెన్నిస్ ఆడేవాన్ని
- సికింద్రాబాద్ వైఎంసీఏ లో మంత్రి అడ్లూరి తో కలసి ప్రారంభోత్సవాలు


**సికింద్రాబాద్, సెప్టెంబర్ 12 ( సిద్దిపేట పవర్ ) :**

మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని, అలాగే మైనార్టీలు కూడ ఎప్పుడూ పార్టీ వెంట నడుస్తారని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం సికింద్రాబాద్ వైఎంసీఏలో వైఎంసీఏ ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటేడ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ అండ్ మల్టీ పర్పస్ ప్రోగ్రామ్ సెంటర్ శంకుస్థాపన, నూతన ఆడిటోరియం లను మరో మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ తో కలసి ఆయన ప్రారంభించారు. ఈసందర్బంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ..క్రిస్టియన్ మైనార్టీలకు అందాల్సిన నిధులు, సంక్షేమ పథకాలు, ఆ వర్గాలకు అందాల్సిన పదవుల గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. అలాగే బడ్జెట్ లో నిధుల కేటాయింపులో కూడా సముచిత స్థానం కల్పించనున్నామని తెలిపారు. వైఎంసీఏ తో తనకు చిన్ననాటి నుంచి అనుబంధం ఉందని, చిన్నప్పుడు నారాయణగూడ గ్రౌండ్ లో క్రికెట్ , టేబుల్ టెన్నిస్ ఆడేవాడినని అన్నారు. విద్యార్థి దశలో క్రికెట్ టోర్నమెంట్ కోసం సింగపూర్ పర్యటనకు వెళ్ళినప్పుడు అక్కడ వైఎంసీఏ లో బస చేశామని గుర్తు చేశారు. అందరూ ఐకమత్యంతో ఉండి వైఎంసీఏ ను మరింత అభివృద్ధిలో తీసుకొని రావాలని ఆకాంక్షించారు. ఆడిటోరియం, గెస్ట్ హౌజ్ లను నిర్మించిన వైఎంసీఏ నిర్వాహకులను మంత్రి అభినందించారు. మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పిస్తుందని, గత ప్రభుత్వం క్రైస్తవ మైనార్టీ వర్గాల ప్రజలను పట్టించుకోలేదని, ఇటీవల జరిగిన సమీక్షలో తెలిసిందన్నారు. కానీ తాను మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత క్రైస్తవ మైనార్టీలకు సంబందించిన స్మశాన వాటికలు, వారికి కేటాయించిన భూముల విషయంలో అమలు కాకుండా పెండింగ్ లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కారించాలని కలెక్టర్ కు ఆదేశించినట్లుచెప్పారు. అలాగే ఈ స్థలాలు కబ్జా కాకుండా కాపాడేలాపెన్సింగ్ తో పాటు సౌకర్యాలను కల్పించాలని ఆదేశించినట్లు తెలిపారు. వైఎంసీఏ ప్రపంచంలోనే సేవలు అందిస్తున్న అత్యుత్తమైన సంస్థ అని దీన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న అద్యక్షులు జయకర్ డేనియల్కు అభినందించారు. మాజీ మంత్రి డాక్టర్ గీతారెడ్డి మాట్లాడుతూ...వైఎంసీఏ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తుందన్నారు. మంత్రి వివేక్ వెంకటస్వామి ఫ్యామిలికి ఎంతో గొప్ప పేరుందని, వారి కుటుంబం అనేక సామాజిక సేవ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. ఈసందర్భంగా వైఎంసీఏ ఆశ్రయ్ కు ఛైర్మన్ గా వ్యవహరించి సేవలు అందించిన మాజీ మంత్రి డాక్టర్ గీతారెడ్డిని అవార్డు జ్ఞాపికతో మంత్రులు సత్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠాగోపాల్, క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ , వైఎంసీఏ అద్యక్షులు జయకర్ డేనియల్ తెలంగాణ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర రావు,మంత్రి అడ్లూరి సతీమణిఅడ్లూరి శాంతికుమారి, కార్పొరేటర్ కొంతం దీపిక, సుప్రీం కోర్టు న్యాయవాది జోయ్స్ , సుప్రీం కోర్టు జడ్జి సూరపనేని నంద, బిషప్ సింగం,మోజాస్,లెనార్డ్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ ఆసుపత్రిలో మరో అరుదైన ఆపరేషన్ ను వైద్యులు నిర్వహించారు.

- దుబ్బాక ఆసుపత్రి
- సూపర్డెంట్ హేమా రాజ్ సింగ్



**దుబ్బాక సిద్ధిపేట పవర్ న్యూస్ సెప్టెంబర్ 12 ప్రతినిధి** సిద్ధిపేట జిల్లా దుబ్బాక పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో హబ్సిపూర్ గ్రామానికి చెందిన మహిళకు చికిత్స ద్వారా ఫైబ్రాయిడ్ గడ్డను తొలగించారు. ఇటీవల తీవ్ర కడుపు నొప్పితో ఇబ్బందులు పడుతున్న మహిళ ప్రభుత్వ ఆసుపత్రికి రావడంతో వైద్య పరీక్షలు నిర్వహించి ఫైబ్రాయిడ్ గడ్డగా గుర్తించారు. డాక్టర్ హేమ్రాజ్ సింగ్ ఆధ్వర్యంలో మహిళకు ఆపరేషన్ నిర్వహించి మూడు కిలోల 200 గ్రాముల ఫైబ్రాయిడ్ గడ్డను తొలగించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన ఆపరేషన్లు ఆరోగ్యశ్రీ ద్వారా చేయడం జరుగుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



## యూరియా అందించలేకనే ఎమ్మెల్యే పై విమర్శలు

- యూరియా అందించలేకనే ఎమ్మెల్యే పై విమర్శలు
- బి ఆర్ఎస్ పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి ర్యాకం శ్రీరాములు.



**దుబ్బాక సిద్దిపేట పవర్ సెప్టెంబర్ 12 ప్రతినిధి**

దుబ్బాక: యూరియా అందించడంలో ఘోరంగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం పై రైతులు మండిపడుతున్నారని అది కప్పిపుచ్చుకోవడానికే దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పై కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేయడం సిగ్గుచేటని బీ ఆర్ఎస్ పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి ర్యాకం శ్రీరాములు విమర్శించారు..దుబ్బాక ఎమ్మెల్యే పై కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న విమర్శలను ఆయన తీవ్రంగా ఖండించారు. నవ్వి పోదురుగాక నాకేం సిగ్గు అన్నట్లు యూరియా సమస్యను పరిష్కరించాల్సింది పోయి రైతుకు అండగా నిలుస్తున్న దుబ్బాక ఎమ్మెల్యే పై అవాకులు చెవాకులు పేలడం పై ప్రజలు గమనిస్తున్నారన్నారు..అధికారంలో ఉన్నప్పటికీ కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు.. దుబ్బాక సొసైటీ పై గతం లో ఆరోపణలు వొచ్చిన నేపథ్యంలో గత ప్రభుత్వం హయాంలో విచారణ చేపట్టడం జరిగిందని, తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అవినీతికి సంబంధించిన వారిపై చర్యలు కూడా తీసుకోవడం జరిగిందన్నారు. ఇవన్నీ తెలిసి కూడా కావాలని మాట్లాడడం సరికాదన్నారు. గత ప్రభుత్వ హాయంలో యూరియా సమస్య రాలేదని అలాంటప్పుడు బ్లాక్ లో అమ్మాల్సిన అవసరం ఏముందని ఆయన ప్రశ్నించారు. దుబ్బాక తో పాటు మెదక్ పార్లమెంటు పరిధిలో అభివృద్ధి కోసం ఎంపీ గా ఉన్న సమయంలో కొత్త ప్రభాకర్ రెడ్డి అహర్నిశలు కృషి చేయడం జరిగిందన్నారు.. రఘునందన్ రావు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రోటోకాల్ ప్రకారం అతనికి శంకుస్థాపనలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆహ్వానించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే ను విమర్శించే ముందు ఏ అధికారం తో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కొబ్బరికాయలు కొడుతున్నారని ఆయన ప్రశ్నించారు.. ఇప్పటికైనా విమర్శలు పక్కన పెట్టి యూరియా సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు

## అలుపెరుగని పోరాటయోధుడు సీతారాం ఏచూరి

- సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్

**చేర్యాల, సెప్టెంబర్ 12 (సిద్దిపేట పవర్)**

అలు పెరుగని పోరాట యోధుడు, అమరజీవి , మాజి పార్లమెంట్ సభ్యులు,సిపిఎం జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి అని సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ అన్నారు. ఏచూరి మొదట వర్ధంతి సభ ఈ రోజు చేర్యాల మండలం నాగపురి, శబాష్ గూడెం గ్రామ కమిటిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వర్ధంతి సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా CPM చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ పాల్గొని మాట్లాడుతూ ఏచూరి భారతదేశ రాజకీయాల్లో విద్యార్థి దశ నుండి చనిపోయేంత వరకు ఐదు దశాబ్దాల పాటు దేశానికి, పార్టీకి సేవలు అందించిన మహానేతనీ, సిద్ధాంతకర్త, విశ్లేషకులనీ,మూడుసార్లు జాతీయ కార్యదర్శి తో పాటు రాజ్యసభలో కూడా దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై నిలదీయడంతో పాటు దేశ అభివృద్ధికి అవసరమైనటువంటి అనేక సలహాలు సూచనలు ఇచ్చి దేశ అభివృద్ధిలో తన పాత్ర పోషించిన మహనేత ఏచూరి అని ఆయన మరణం వామ పక్షఉద్యమానికి, అభ్యుదయ వాదులకు దేశ ప్రజలకు నష్టమని అన్నారు. ఆయన ఆశయాలను మరింత ముందుకు తీసుకుపోవడం కోసం సిపిఎం దేశ వ్యాప్తంగా ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తూ ప్రజల పక్షాన నిలబడుతుందన్నారు. భారత ప్రజాస్వామ్యానికి మూల స్తంభాలైన స్వేచ్ఛ, సమానత్వం, సౌభాతృత్వం, సామాజిక న్యాయం ఈ నాలుగు మూల స్తంభాలను బిజెపి ధ్వంసం చేస్తుందని, ప్రజల స్వేచ్ఛను అరిస్తుందని అనేక సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసినటువంటిగొప్ప నాయకుడు వీటిని కాపాడడం ద్వారానే భారత ప్రజాస్వామ్యం నిలబడుతుందని చెప్పడం జరిగిందన్నారు. ఏ రాష్ట్రంలో ఎన్నికలుంటే ఆ రాష్ట్రంలో అవినీతికి పాల్పడి అక్రమ పద్ధతులలో బీజేపీ గెలుస్తుందన్న ఈ కార్యక్రమంలో పార్టీ సీనియరు నాయకులు మోకు దేవేందర్ రెడ్డి,మండల కమిటి సభ్యులు నాగపురి కనకయ్య, మోకు ఇంద్రం, నాయకులు. SD ఇస్మాయిల్, ఆవుల చంద్రయ్య, జిడాల చంద్రయ్య,శబాష్ గూడెం గ్రామం కార్యదర్శి దండ్ల రమేష్, నాయకులు గందాల బాలు, దాసరి కనకయ్య, దండ్ల కొమురయ్య, SD మునీర్, రాజపేట జాన్, ముత్తగారి లక్ష్మయ్య, భూ లక్ష్మి నర్సింగ రావ్,ముత్తగారి శ్రీనివాస్, దేవులపల్లి కృష్ణమూర్తి,రమేష్, దేవనబోయిన కనకయ్య, ఉల్లంపల్లి రవి, ఎలుగు రవి, బండకింది యాదగిరి, నాగేష్, నాగపురి కిరణ్,బండకింది యాదగిరి తదితరులు పాల్గొన్నారు



## దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే వీకెండ్ రాజకీయాలకు పరిమితం అయ్యాడు.

- సిద్దిపేట్ జిల్లా కాంగ్రెస్ పార్టీ
- కార్యదర్శి ఏలూరు కమలాకర్ !

**దుబ్బాక సిద్ధిపేట పవర్ న్యూస్ సెప్టెంబర్ 12 ప్రతినిధి** టిఆర్ఎస్ నాయకుల వ్యవహారం ఎలా ఉందంటే ప్రతివ్రత నే కానీ సాయంత్రమైతే ఇంటికీపోదు. అన్నట్టుంది దుబ్బాక టిఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యే ఈ ప్రాంతంలో ఎంపీగా పది సంవత్సరాలు అధికారంలో ఉన్నాడు ఎంపీగా ఉన్నప్పుడు దుబ్బాక పిఎసిఎస్ లోని యూరియా అవినీతి అక్రమాలు జరగలేదా? మీరు రైతులకు ఇచ్చిన యూరియా యెంత? మీరు బ్లాక్ అమ్మిన యూరియా ఎంత? విచారణకు సిద్ధమా? మీరు అవినీతిలో మీపార్టీ నాయకులకు కాపాడుకొని అందులో చిన్న చిన్నపాటి ఉద్యోగులను బలి పశువు చేసిన చరిత్ర మీది కాదా?
అదేవిధంగా ఈ ప్రజాపాలన కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి సంక్షేమ అభివృద్ధి పథకాలలో మా వాటా కోటా కావాలని మీరు అడిగారు. అదే మీరు అధికారం ఉన్నప్పుడు ఈ ప్రాంత ఎమ్మెల్యే రఘునందరావు ను కనీసం కొబ్బరికాయ కొట్టనీవలేరు మీరు ఈ దుబ్బాక ప్రాంతంలో సిసి రోడ్లు మీ కోట అని ఇందిర ఇండ్లు మీ కోట అని ఎమ్మెల్యే మరి ఈ ప్రాంతంలో ప్రజలకు ఒక యూరియా సమస్య వస్తే నీకోట ని వాటా ఎటుపోయే న్యాయం చేసే వ్యక్తిగా పోయి ఈ ప్రాంతంలో ధర్నాల పేరిట రాష్ట్ర ప్రభుత్వం పైన దుష్ప్రచారం చేశాతున్నావు ఇది కరెక్టేనా ఎమ్మెల్యే స్థానిక ఎంపీ రఘునందరావు యూరియా మా కేంద్ర ప్రభుత్వ పరిధిలో అని చెప్పకనే చేపినారు మీరు ఈ ప్రాంత రైతులకు అండగా ఉండాల్సిపోయి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ వికెండ్ రాజకీయాలు పరిమితమైన మీరు ఏడపడుకున్నారు అని ఆత్మ విమర్శ చేసుకోవాలని ఎమ్మెల్యేకి హితువు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ ప్రతాప్ మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మెర శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రూప్ 1 అభ్యర్థులకు న్యాయం చేయాలి

- BRSV రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్



**చేర్యాల, సెప్టెంబర్ 12 (సిద్దిపేట పవర్)** తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతవరకు ఏ విధంగా న్యాయం చేయలేదని BRSV రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్ విమర్శించారు....ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ గ్రూప్ 1 అభ్యర్థులకు న్యాయం కలిగించాలని, 21,075 అభ్యర్థుల కి 21,085 అభ్యర్థుల ఫలితాలను ప్రకటించడం ఆశ్చర్యాన్ని కలిగించింది అని, మిగతా పది అభ్యర్థులు ఎవరో తెలపాలి అని డిమాండ్ చేశారు..BRS ప్రభుత్వం విడుదల చేసి, పరీక్షలు నిర్వహించిన ఉద్యోగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఫోటోలు దిగి మేము 60,000 ఉద్యోగాలు ఇచ్చాము అని చెప్పుకోవడం సిగ్గుచేటు అని, నిరుద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమైనా చిత్తశుద్ధి ఉంటే వారికి న్యాయం చేయాలని పర్వతాలు యాదవ్ డిమాండ్ చేశారు..

## మిరుదొడ్డి మండల కేంద్రంలో సమిత కిరాణా షాపుల్లో ఆకస్మికంగా చేశారు

- సిద్దిపేట పవర్ మిరుదొడ్డి సెప్టెంబర్ 12

సిద్దిపేట జిల్లా మండల కేంద్రమైన మిరుదొడ్డి పరిధిలోని పలు గ్రామాలలో సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ ఉత్తర్వుల మేరకు మిరుదొడ్డి ఎస్ఐ సమత మరియు సిబ్బంది మిరుదొడ్డి మండలంలో ఉన్న కల్లు డిపోలు మరియు కిరాణా షాపులపై ఆకస్మికంగా తనిఖీ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఎవరైనా అసాంఘిక చర్యలకు పాల్పడితే వారిని కఠినంగా శిక్షించడం జరుగుతుందని మిరుదొడ్డి ఎస్ఐ తెలిపారు.




## వజ్రమ్మ చిత్రపటానికి నీవలర్పించిన రాష్ట్ర ముదిరాజ్ సమితి ఉపాధ్యక్షులు రాగుల రాజు

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామంలో వంటేరు ప్రతాపరెడ్డి మాతృమూర్తి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న వారిని టీఎంపీస్ తెలంగాణ ముదిరాజు సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాగుల రాజు ముదిరాజు యఫ్ డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డిని పరామర్శించి మనోధైర్యంతో ఉండాలని ప్రగాఢ సానుభూతి తెలిపారు.అయన వెంట గజ్వేల్ కాన్స్టెన్సీ ముదిరాజ్ సంఘం నాయకులు జగవదేపూర్ యూత్ అధ్యక్షుడు హేమసురేష్ ముదిరాజ్ ముదిరాజ్ సంఘం మండలం మహిళా అధ్యక్షురాలు కోన్నే జయమ్మ ముదిరాజ్ జగదేవపూర్ మండలం ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఐఎన్ టీయూసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షునిగా " ఆస ముత్యం "..!

**దుబ్బాక, సిద్దిపేట పవర్ సెప్టెంబర్ 12: ప్రతినిధి**

ఇండియా నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ( ఐఎన్టీయూసీ) ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడిగా దుబ్బాక ఆర్టిసి కండక్టర్ ఆస ముత్యం ఏకాగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల పక్షానే ఉండే ప్రభుత్వం అన్నారు. నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా ఏకాగ్రీవంగా నియమించిన జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డికి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకస్వామి కి, మైనంపల్లి హనుమంతరావు, దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## కార్లు కిరాయికి తీసుకొని అమ్ముకునే ముఠాను పట్టుకొని అరెస్టు చేసిన సిద్దిపేట టూ టౌన్ పోలీసులు

**సిద్దిపేట పవర్:** టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ కేసు వివరాలు తెలియపరుస్తూ ఈ సంవత్సరం జూన్, జులై ఆగస్టు నెల లో పై ఐదుగురు నిందితులు కలిసి రోజుకు 1200/ రూపాయల చొప్పున, సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాలో కార్లు కిరాయికి తీసుకొని వాడుకొని తరువాత చెర్ల పటేల్ గూడా కి చెందిన నరేష్ ద్వారా కొన్ని కుదవ బెట్టి కొన్ని ధనవత్ మాత్య మరియూ దానవత్ సంతోష్ లకు, కార్లు అమ్మి డబ్బులు పంచుకున్నారు, ఇట్టి విషయం గురించి సమీర్ అను అతను ఒక 5 కార్లను మహేష్ మరియు శేఖర్ అలియాస్ రాజశేఖర్ కి కిరాయికి ఇవ్వగా కార్ యజమానులకి కొన్ని రోజులు కిరాయి ఇచ్చి తరువాత ఇవ్వక పోవడం తో మహేష్ మరియు శేఖర్ లను నిలదీయగా కార్లు కొన్ని ఇబ్రహీంపట్నం ఏరియాలో ఉన్నాయ్ కొన్ని అమ్మినం అని చెప్పగా సమీర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఇబ్రహీంపట్నం కి వెళ్లి 6 కార్లను సిద్దిపేట 2టౌన్ పరిధిలో ని TS35A5150, TS07GN5296 ,TS36E5926 . TS21C2349, సిద్దిపేట వన్ టౌన్ పరిధిలో ని TS 05 EP 7382, TS 08GG 4559 స్వాధీన పర్చుకొని , పట్నం నరేష్ ని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించడం జరిగింది. మిగతా నలుగురు నిందితులు పరారీలో ఉన్నారు వారి వద్ద మరో నాలుగు ఉన్నాయి కేసు విచారణ కొనసాగుతుంది త్వరలో వారిని పట్టుకుని మిగతా కార్లు రికవరీ చేసి అరెస్టు చేస్తామని ఇన్స్పెక్టర్ ఉపేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ మాట్లాడుతూ కార్లు అద్దెకి ఇచ్చే యజమానులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు, కారు ఎవరికి ఇస్తున్నారు అతని పూర్తి వివరాలు, మరియు మీకు నమ్మకం ఉన్న వ్యక్తులకు మాత్రమే కార్లు అద్దెకు ఇవ్వాలని తెలిపారు. పరిచయం లేని వ్యక్తులకు కార్లు అద్దెకు ఇచ్చి మోసపోవద్దని ఇన్స్పెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

**నిందుతుల వివరాలు**

1 మిద్దెల మహేష్ తండ్రి శ్రీనివాస్, వయస్సు 30 సంవత్సరాలు, గ్రామం చిన్నకోడూరు, (పరారీలో ఉన్నాడు)

2 బూరుగుపల్లి శేఖర్ తండ్రి శంకర్, వయస్సు 26 సంవత్సరాలు, గ్రామం బస్వాపూర్, మండలం తంగెళ్ళపల్లి, జిల్లా రాజన్న సిరిసిల్ల ( పరారీలో ఉన్నాడు)

3 పట్నం నరేష్ తండ్రి ముత్యాలు, వయస్సు 23 సంవత్సరాలు, నివాసం చర్ల పటేల్ గూడ, రంగారెడ్డి జిల్లా (అరెస్టు చేయడం జరిగింది)

4 ధనవత్ మాత్య, శ్రీ హోమ్స్ ఆల్మస్ గూడ, మీరాపేట్ రంగారెడ్డి జిల్లా (పరారీలో ఉన్నాడు)

5 ధనవత్ సంతోష్, పెద్ద తండా దిలావర్పూర్, నల్లగొండ జిల్లా (పరారీలో ఉన్నాడు)



## గొర్రెల కాపరుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం

- **వివక్షాపూరితంగా వ్యవహరిస్తున్న రేవంత్ సర్కార్.**
- **గొర్రెల కాపర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోచబోయిన శ్రీహరి యాదవ్ హెచ్చరిక..**

**సిద్దిపేట పవర్:**

నేడు సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఏర్పాటుచేసిన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో గొల్ల కురుమలు ప్రాతినిధ్యం లేని ఏకైక మంత్రివర్గంగా రేవంత్ రెడ్డి క్యాబినెట్ కొనసాగుతుందని ఇది కులం పట్ల వివక్షకు నిదర్శనమని, రాజకీయంగా అత్యంత వివక్షపూరితంగా వ్య వహరిస్తున్నటువంటి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ సర్కార్ ఇప్పటికైనా గొల్ల కురుమ యాదవుల పట్ల గొర్రెల కాపర్ల పట్ల వివక్షను మానుకొని కనీస వైద్య సదుపాయాలు నట్టల మందులను సరఫరా చేసి పశువులకు సంబంధించి పశు వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని డిమాండు చేశారు. నామినేటెడ్ పదవులలో, క్యాబినెట్లో గొల్ల కురుమలకు ప్రాతినిధ్యం కల్పించాలని గత కెసిఆర్ ప్రభుత్వం 4లక్షల మందికి పైగా గొఱ్ఱెలయూనిట్ల పంపిణీ జరిపిందని, మిగతా వారికి మీరు ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా రెండు లక్షల రూపాయల నగదు బదిలీని వెంటనే చేపట్టాలని లేని ఎడల కాంగ్రెస్ పార్టీ 100 రోజుల్లో ఇస్తానని, 630 రోజులు గడిచిన నేటికీ ఇవ్వకపోవడానికి నిరసిస్తూ ఎక్కడికక్కడ కాంగ్రెస్ మంత్రుల మరియు ప్రభుత్వ కార్యక్రమాలలో నిరసన తెలుపుతూ నిలదీయాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా సహకార సంఘాల్లో నూతన మెంబర్షిప్లని నూతన సొసైటీలను ఏర్పాటు చేసి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని ఫెడరేషన్ ఏర్పాటు చేసి బడ్జెట్ కేటాయించాలని గొల్లలకి యాదవులకు కురుమలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వృత్తి కోసం ఫెడరేషన్ అయితే తమకు నచ్చిన పని వచ్చిన పని చేసుకోవడం కోసం కార్పొరేషన్ ద్వారా ప్రత్యేకమైనటువంటి ఏర్పాటు చేసి నిధులు వెంటనే విడుదల చేయాలని పశు సంవర్ధక శాఖ లోని ఖాళీలను భర్తీ చేయాలనీ,ఇప్పటికే 28% సన్న జీవాల సంఖ్య 21నెలల కాలంలో తగ్గిందని భవిష్యత్తులో ఇలాగే వ్యవహరిస్తే విపరీతమైనటువంటి ఎరువుల కొరత, సేంద్రియ ఎరువుల కొరత, పుష్టికరమైన, ఆహారమైనటువంటి మాంసం కొరత తీవ్రంగా ఏర్పడుతుందని, ఇది గొల్ల కురుమలకు



జీవనోపాధి మాత్రమే కాదని మొత్తం సమాజానికి సంబంధించినటువంటి ఆహార సమతుల్యతని దెబ్బతీసే విధంగా ఉంటుందని, కాబట్టి వెంటనే పశుసంవర్ధక శాఖ ప్రత్యేకమైనటువంటి సమీక్ష జరిపి మా అభివృద్ధి సంక్షేమం కోసం ప్రణాళికలు రూపొందించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. స్కాం పేరుతో కాలయాపన చేస్తూ స్కీమ్ ను రద్దు చేసి బొంద పెట్టె కుట్రలు మానుకోవాలని హెచ్చరించారు. లేని యెడల ఇకనుండి జరిపే ప్రభుత్వ మరియు పార్టీ కార్యక్రమాలను అడ్డుకుంటామన్నారు. ఈ పత్రిక సమావేశంలో కురుమ సంఘం సిద్దిపేట జిల్లా శాఖ అధ్యక్షులు కోరే ఎల్లయ్య కురుమ, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు మామిండ్ల ఐలయ్య యాదవ్, కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జిందం రాజమల్లయ్య కురుమ, గంగాపూర్ పిఏసిఎస్ చైర్మన్ ములకల కనకరాజు యాదవ్, మాజీ సర్పంచులు కాల్వ ఎల్లయ్య యాదవ్, పి శ్రీకాంత్ యాదవ్, నరసింహులు యాదవ్,వంగ సంపత్ యాదవ్, జక్కుల రాజయ్య కురుమ, కుల సంఘము జిల్లా నాయకులు రమేష్ కురుమ, కోటగిరి ప్రభాకర్ కురుమ, సందబోయిన నాగరాజు యాదవ్ గుండెల్లి శ్రీనివాస్ యాదవ్, ఎద్దు యాదగిరి యాదవ్, రవి కురుమ తదితరులు పాల్గొన్నారు

## 24 గంటల్లో పోయిన ఫోన్‌ను తిరిగి అప్పగించిన పోలీసులు

24 గంటల్లో పోయిన ఫోన్ ను సిద్దిపేట వన్ టౌన్ పోలీసులు తిరిగి భాధితులకి అప్పగించారు. సిద్దిపేట వన్ టౌన్ సిఐ వాసుదేవరావు చెప్పిన వివరాల ప్రకారం బుధవారం సాయంత్రం సిద్దిపేట పాత బస్టాండ్ లో గుర్తుతెలియని వ్యక్తి సెల్ ఫోన్ దొంగిలించగా.. ఫిర్యాదు అందుకున్న పోలీసులు సీఈఐఆర్ టెక్నాలజీ, సీసీటీవీ ఆధారంగా కనుకొని శుక్రవారం భాధిత బంధువులకు సీఐ వాసుదేవరావు అందజేశారు.24 గంటల్లో పోయిన ఫోన్ ను తిరిగి అప్పగించడం పట్ల భాధిత



కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నంగునూరు మండలంలో జీపీఓలు నియామకం

**నంగునూరు, సెప్టెంబర్ 12 (సిద్దిపేట పవర్)**

నంగునూరు మండల తాసిల్దార్ సరిత మాట్లాడుతూ శుక్రవారం మండలంలో 20 రెవెన్యూ గ్రామాలకు గాను 11 క్లస్టర్లను ఏర్పాటు చేసి, గ్రామ పాలన అధికారాలు (జిపిఓ)లు నియామకం అయినట్లు తెలిపారు. ఈ నియామకల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పథకాలు, సేవలను ప్రజలకు మరింత సులభంగా అందించేందుకు వీలు కలుగుతుందన్నారు. క్లస్టర్ల వారీగా నియమించబడిన జిపిఓలు కొండంరాజుపల్లి, ఖాతా: ఎన్ మమత. ఘనాపూర్, అక్కనపల్లి: ఎం. శ్రీనాథ్. గట్లమల్యాల,సంతోష్ నగర్: జి. రమేష్. నంగునూరు, సిద్ధనపేట: డి. దేవరాజు. ఖానాపూర్, నాగరాజుపల్లి, అంక్సాపూర్: ఆంజనేయులు. నర్మెట్ట, మైసంపల్లి, అప్పలాయిచెరువు: ఎన్. సాయిలు. ముండ్రాయి, రాజగోపాల్పేట్: ఎం.శివరాజం. పాలమాకుల: పి.మమత. బద్దిపడగ, దర్గాపల్లి, జేపీ తండా: జి.రమేష్. మగ్గంపూర్, రాంపూర్: ఎస్. రవీందర్. కోనాయిపల్లి, వెంకటాపూర్, తిమ్మాయిపల్లి ఈ నియామకాలతో మండలంలోని గ్రామాల ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత వేగంగా అందుతాయని తహసిల్దార్ సరిత తెలిపారు.ఈ జిపిఓలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తారుఅన్నారు.

## గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ గా ప్రొ. వాణి బాధ్యతల స్వీకరణ

- **విషెస్ చెప్పిన టీఎన్జీవో నేతలు**

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 12 (సిద్దిపేట పవర్):** సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి నూతన సూపరింటెండెంట్ గా అడిషనల్ డీఎంఈ ప్రొఫెసర్ డాక్టర్ వాణి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డా.వాణిని టీఎన్జీవో గాంధీ యూనిట్ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పూల బొకేను అందించి విషెస్ చెప్పారు. గాంధీ ఆసుపత్రి బ్రాండ్ ఇమేజ్ ని పెంచడానికి జరిగే కృషిలో తాము కూడా భాగస్వాములు అవుతామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి గాంధీకి వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించే ప్రక్రియలో తాము సహాయ సహకారాలు అందిస్తామన్నారు. టీఎన్జీవో ప్రెసిడెంట్ ప్రభాకర్, సెక్రటరీ ప్రసన్న, నాయకులు శ్రావణ్, భావన విజయలక్ష్మి సరళ కలీం మక్సుద్ జనార్ధన్ గోపాల్ సత్యనారాయణ,శ్రీనివాస్ పాల్గొన్నారు.



## యూరాలజీ విభాగానికి రూ.5లక్షల వైద్య పరికరాల డొనెట్

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 12 ( సిద్దిపేట పవర్ ) :**

గాంధీ ఆసుపత్రిలోని యూరాలజీ డిపార్ట్మెంట్ కు కార్నర్ స్టోన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ తన సీఎస్ఆర్ కార్యక్రమాల్లో భాగంగా రూ 5 లక్షల మెడికల్ ఎక్విప్ మెంట్ ను అందచేసింది. ఈమేరకు శుక్రవారం గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ ఎస్.వాణిని కలిసిన కంపెనీ ప్రతినిధులు మెడికల్ ఎక్విప్ మెంట్ ను అందచేశారు. ఈ పరికరాలను యూరాలజీ విభాగంలో కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలో ఉపయోగిస్తారు. కార్నర్ స్టోన్ ఇండియా వైస్ప్రెసిడెంట్ కిరన్ తనికెళ్ళ, సీనియర్ టెక్నికల్ ఆర్కిటెక్ట్ ఉషశ్రీ, ఎస్.తేజ్ కుమార్,కె.హరిచైతన్య, బి.యోగేశ్ పాల్గొన్నారు.



## మచ్చ శ్రీనివాస్ వాళ్ళ తండ్రి విట్టల్ మరణించిన విషయం తెలుసుకుని వారి కుటుంబాన్ని పరామర్శించిన మిత్ర బృందం

**దుబ్బాక సిద్దిపేట పవర్ సెప్టెంబర్ 12ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్ తండ్రి మచ్చ విట్టల్ ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని శుక్రవారం వారి కుటుంబాన్ని ఆయన మిత్ర బృందం పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మిత్ర బృందం జర్నలిస్టు ఆకులశ్రీనివాస్ . ఆర్టీసీ కండక్టర్ ఆస ముత్యం, మర్గల సత్యానందం, పెద్ద పులి యాదగిరి,తునికి సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

**దుబ్బాక సిద్దిపేట పవర్ సెప్టెంబర్ 12 ప్రతినిధి**

చిట్టాపూర్ గ్రామానికి చెందిన పుసుకూరి సతీష్ తండ్రి పేరు బాలరాజు అనే వ్యక్తి గ్రామాల నుండి రేషన్ కార్డు ఉన్న వ్యక్తుల దగ్గర తక్కువ ధరకు రేషన్ బియ్యం కొని ఎక్కువ దొరకు పౌల్ట్రీ ఫార్మ్స్ కు అమ్మడానికి ట్రాక్టర్ లో తరలిస్తుండగా అతనిని చిట్టాపూర్ శివారులో భూంపల్లి ఎస్సై పట్టుకున్నారు పట్టుకున్న రేషన్ బియ్యాన్ని డిప్యూటీ తాసిల్దార్ సివిల్ సప్లై డిపార్ట్మెంట్ వచ్చి పంచనామా నిర్వహించి సతీష్ పై తగు చర్య నిమిత్తం దరఖాస్తు ఇచ్చినారు





## సాగు పెరిగింది యూరియా తగ్గింది

- **బిఅర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య**



**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం:** యూరియా కొరత రైతుల వెత మండలంలో రైతులను యూరియా కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. పనులు వదులకొని సొసైటీ గోదాముల వద్ద పడిగాపులు కాస్తున్నారు. బస్తా యూరియా కోసం గంటల తరబడి క్యూలో నిలబడాల్సిన దుస్థితి నెలకొన్నది. సరిపడా యూరియా అందకపోవడంతో రైతులు ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తూ నిరాశతో వెనుదిరుగుతున్నారని మండల బి అర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లో ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూరియా కష్టాలు కొనసాగుతూనే ఉన్నాయని యూరియా సరఫరా తక్కువగా ఉండడం, అనూహ్యంగా గత ఏడాదికన్నా పంటల సాగు పెరగడంతో ఈ సమస్యలు నెలకొన్నాయి. యూరియా వాడితే తప్పా దిగుబడి ఆశించిన స్థాయిలో రాదనేది రైతుల భావన. దీంతో ఎప్పటిలాగే యూరియా కోసం నానా ఇబ్బందులు పడుతున్నారు. రాత్రనక పగలనక ఎరువుల విక్రయ కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. తిండి, తిప్పలు లేక పొద్దంతా లైన్లలో ఉన్నా ఒక్కొక్క సారి ఒక్క బస్తా కూడా దొరకడం లేదు. దీంతో సహనం కోల్పోయిన రైతులు ఆందోళనలకు గురవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు కోట్లాడుకునే పరిస్థితి ఏర్పడిందని రైతు రాజ్యం ఇదేనా సీఎం రేవంత్ రెడ్డి అని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో రైతులకు ఎరువుల కొరత లేకుండా సకాలంలో ఎరువులు అందించిన ఘనత కేసీఆర్ కు దక్కించుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణలో సబ్బండ వర్గాల ప్రజలకు సమస్యలు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వల్ల బస్సులో మహిళలు సీట్లు దొరక్క కొట్టుకుంటున్న సందర్భాలు చూశామని ప్రస్తుతం యూరియ దొరక్క మార్కెట్ యార్డులోనే మహిళలు శిగలు పట్లు పట్టుకోవడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని మండి పడ్డారు. పంటకు సకాలంలో యూరియా అందక ఎదుగుదల ఆగిపోతుందని, యూరియా అందించడంలో సీఎం రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలం అయ్యారని ఆరోపించారు. ఒక యూరియా బస్తా కోసం రోజుల తరబడి పడిగాపులు, రాత్రి పూట జాగారం చేయాల్సి పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. రైతులు ఇటు యూరియా కోసం ఆటు పంట కోసం పడరాని ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అంటేనే కరువులు చిరునామా అని రైతులకు యూరియా అందించాలని, పంట నష్టం ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు.

## అంగన్వాడీ కేంద్రంలో, సంచార జాతుల వారి మధ్యలో స్కై ఫౌండేషన్ వేడుకలు

- **ఘనంగా 13 వ వార్షికోత్సవ సెలబ్రేషన్స్**

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 12 ( సిద్దిపేట పవర్ ):** స్కై ఫౌండేషన్ సంస్థ స్థాపించి పదమూడు సంవత్సరాలు దాటినా శుభ సందర్భంగా శుక్రవారం అంగన్వాడీ కేంద్రంలో వేడుకలు నిర్వహించారు. చిన్నారులతో కేక్ కట్ చేయించి, రకరకాల తినుబండారాలు,నోట్ పుస్తకాలు, పలకలు, బలపాలు, ఇతర స్టేషనరీ వస్తువులు, బహుమతులు అందించారు, అలానే రోడ్ల పక్కన జీవనం సాగించే సంచారజాతుల వారితో కేక్ కట్ చేయించి, ఆహారం, బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్. వై. సంజీవ కుమార్, ఉపాధ్యక్షురాలు ఓ.పావని పాల్గొన్నారు. గత 13 ఏండ్లుగా వేలాది సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ, అందరికి ఆదర్శంగా నిలుస్తున్న స్కై ఫౌండేషన్ నిర్వాహకులను పలువురు ఈసందర్భంగా అభినందించారు.





## జై భీమ్ యూత్ దేవి శర్ననవరాత్రి ఉత్సవ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక.

- **జై భీమ్ యూత్ అధ్యక్షునిగా ఎర్రోళ్ల మహేష్ కోశాధికారిగా ధర్మారం మహేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న యూత్ సభ్యులు.**
- **అమ్మవారి ఉత్సవ ప్రచార కార్యదర్శి పెద్దమాతరి నవీన్ కుమార్.**

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ సెప్టెంబర్ 12 ప్రతినిధి** మిరుదొడ్డి మండల కేంద్రంలోని జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఏకగ్రీవంగా ఎర్రోళ్ల మహేష్ ధర్మారం మహేష్ కోశాధికారిగా యూత్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మాపై నమ్మకం ఉంచి దేవి శరన్నవరాత్రి ఉత్సవానికి బాధ్యతలు అప్పగించిన యూత్ సభ్యులకు అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ కోశాధికారి ధర్మారం మహేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. గత 15 సంవత్సరాల నుంచి జై భీమ్ యూత్ ను ఆదరిస్తున్న గ్రామ ప్రజలు ఎప్పటిలాగానే అమ్మవారి ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరుపుతామని అమ్మవారి యొక్క నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తామని యూత్ సభ్యులు మిరుదొడ్డి గ్రామ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. యూత్ సభ్యులు కార్యదర్శి ముక్కపల్లి కరుణాకర్ ప్రధాన కార్యదర్శి ధర్మారం సాయికుమార్ సహదారులు ఎర్రోళ్ల పరుశురాములు ఎర్రోళ్ల వరుణ్ దమ్మన్నపేట కనకరాజు.క్రీడా కార్యదర్శిలు పుల్లూరు ప్రశాంత్ ధర్మారం శివకృష్ణ. సాంస్కృతిక కార్యదర్శి ముక్కపల్లి హరికృష్ణ శోభా యాత్ర కార్యదర్శులు ధర్మారం నితిన్ ముక్క పల్లి ప్రభాకర్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు

